
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 297 | హైదరాబాద్ | శనివారం | 13 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-

## ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే

# ‘హైడ్రా’

● ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా ఉండాలన్న సీఎం ● ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగింపు, అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలి ● జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు, అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్ లో వచ్చేలా జాగ్రత్త వహించాలి ● నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండి ● హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి ● ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి

● అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి..

● అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండి




**తెలంగాణవీణ,హైదరాబాద్,జులై 12**:ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం, చెరువులతో పాటు నాలాల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, అక్రమంగా వెలిసిన నిర్మాణాలను కూల్చివేయడం, ఆక్రమణలను తొలగించడం, నిబంధనలకు విరుద్ధంగా పుట్టుకొచ్చిన ఫ్లెక్సీలు, హోర్డింగులను తీసేయడం..ఇలాంటివన్నీ ఇప్పుడు హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్) చేపట్టనున్నది. హైదరాబాద్ సిటీ మొదలు ఔటర్ రింగు రోడ్డు వరకు దాదాపు రెండు వేల చదరపు కి.మీ. మేర ఉన్న ప్రాంతమంతా హైడ్రా పరిధిలోకి రానున్నది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, జలమండలి, ట్రాఫిక్ పోలీసు, సిటీ పోలీస్, విజిలెన్స్, విద్యుత్ తదితర పలు విభాగాల సమన్వయంతో ఈ కొత్త వ్యవస్థ పనిచేయనున్నది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ (డిజాస్టర్ మేనేజ్మెంట్) విభాగానికి ప్రత్యామ్నాయంగా ‘హైడ్రా’ వ్యవస్థ ఉనికిలోకి వస్తున్నది.రోజురోజుకూ విస్తరిస్తున్న హైదరాబాద్ నగర ప్రజల అవసరాలకు, మెరుగైన సేవలందించేందుకు వీలుగా ‘హైడ్రా’ పనిచేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ చట్టానికి అనుగుణంగా ఈ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని భావించిన సీఎం రేవంత్.. దీని ఫంక్షనింగ్, నిర్వహణా వ్యవస్థ, నిర్మాణం, సిబ్బంది సంఖ్య, విధివిధానాలు తదితరాలపై లోతుగా అధ్యయనం చేసి ముసాయిదా నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం వివిధ విభాగాలకు చెందిన అధికారులతో సమీక్ష సందర్భంగా అనేక అంశాలను వివరించి భవిష్యత్తులో ఈ వ్యవస్థ ఎలాంటి పనిచేయనున్నదో దిశానిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ మొదలు విద్యుత్ శాఖ వరకు అనేక విభాగాల సమన్వయంతో సమర్థవంతంగా పని చేసేలా ఉండాలని నొక్కిచెప్పారు. ఇప్పుడున్న ఈవీడీఎం విభాగాన్ని దానికి అనుగుణంగా

వివరాలు 2లో



## గాంధీ భవన్, తెలంగాణ భవన్‌లు

# రెండు ఒక్కటే..: కిషన్ రెడ్డి

- ఆ రెండు పార్టీలు కవల పిల్లలుతప్పుడు ప్రచారంతోనే కాంగ్రెస్ కు అధికారం
- ఈ ఏడు నెలల్లో రేవంత్ చేసింది గుండు సున్నా
- పార్టీ పిరాయింపులు... ఢిల్లీకి డబ్బు పంపుడు
- ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని
- బిజెపి విస్తృతస్థాయి సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు

**తెలంగాణవీణ,శంషాబాద్,జులై 12**: గాంధీ భవన్‌కు, తెలంగాణ భవన్‌కు తేడా లేదని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి చీఫ్ కిషన్ రెడ్డి . శంషాబాద్‌లోనేడు జరిగిన తెలంగాణ రాష్ట్ర బిజెపి విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, : కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీ లు కవల పిల్లలు.. తో బొట్టువులని.. కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్ లో చేరుతారు.. బీఆర్ఎస్ గెలిస్తే కాంగ్రెస్ లో చేరుతారని ఎద్దేవా చేశారు.కెసిఆర్ పాలనలో వందలాది మంది కార్యకర్తలు జైలు కు వెళ్ళారని, అనేకమందిపై అక్రమ కేసులు పెట్టారన్నారు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో 10 సంవత్సరాలు కెసిఆర్ ప్రభుత్వం మీద పోరాటం చేశామన్నారు. రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి లో, రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ స్థానం నుండి బీజేపీ గెలిచిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ,బీఆర్ఎస్ ఒకటే ననే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలు కానీ హామీలు ఇచ్చి మభ్య పెట్టిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అమిత్ షా వీడియో ను మార్ఫింగ్ చేసిందని రిజర్వేషన్ లు ఎత్తేస్తారని దుష్ప్రచారం చేసి లబ్దిపొందిందని విరుచుకుపడ్డారు కిషన్ రెడ్డి . పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ విజయం సాధారణం కాదన్నారు. బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదన్నారు. అసెంబ్లీ లుగా చూస్తే బీజేపీ 46 స్థానాల్లో మొదటి స్థానం వస్తే బీఆర్ఎస్ కేవలం 3 స్థానాల్లో మొదటి స్థానం వచ్చిందన్నారు. కాంగ్రెస్ అతి తక్కువ కాలం లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. ఏ ఒక్క గ్యారంటీ నీ కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం లో ఎక్కడ చూసినా ఆందోళనలు , నిరసనలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఫిరాయింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు.**పిరాయింపులు.. డబ్బులు ఢిల్లీకి పంపడం ..**రాజకీయ ఫిరాయింపులు, తెలంగాణ ను దోచుకొని డిల్లీకి పంపించడం ఈ రెండు పనులు మాత్రమే కాంగ్రెస్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టో లో పార్టీ మారితే అనర్హత వేటు వేస్తానని పాంచ్ న్యాయ పేరుతో పెట్టిందన్నారు. నిస్సిగ్గుగా, అనైతికంగా చట్ట వ్యతిరేకంగా ఫిరాయింపుకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని ప్రతి రోజూ రేవంత్ రెడ్డీ నడి రోడ్డు మీద అవహేళన చేస్తున్నారన్నారు.**త్వరలోనే ఆ రెండు పార్టీలు కలసిపోతాయి..** కాంగ్రెస్, బీఆర్ఎస్ వేర్వేరు కాదని , భవిష్యత్ లో ఆరెండు పార్టీలు కలుస్తాయన్నారు. పొత్తు, గిత్తు ఉంటే ఆ రెండు పార్టీ ల మధ్యనే అన్నారు. రెండు పార్టీ లు అవినీతి పార్టీ లే అన్నారు. బీజేపీ తెలంగాణ ప్రజలతో

వివరాలు 2లో



## ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు

**తెలంగాణవీణ,ఢిల్లీ,జులై 12**: సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ కు ఊరట లభించింది. ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది.ఢిల్లీ లిక్కర్ ఈడీ మనీలాండరింగ్ కేసులో ఆయనకు ధర్మాసనం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ లిక్కర్ కేసులో తన అరెస్ట్ అక్రమం అని కేజ్రీవాల్ వేసిన పిటిషన్ ను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసినట్టు జస్టిస్ సంజీవ్ కన్నా ధర్మాసనం తెలిపింది. గత నెల 27న ఢిల్లీ లిక్కర్ కేసులో

వివరాలు 2లో



## హిమాన్షును ఆశీర్వదించిన కేసీఆర్

**తెలంగాణవీణ,హైదరాబాద్,జులై 12**: తన మనుమడు హిమాన్షును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీర్వదించారు. శుక్రవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో హిమాన్షు పుట్టిన రోజు వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మనుమడిని శతమానంభవతి అంటూ కేసీఆర్ దంపతులు ఆశీర్వదించారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ పిలుపుమేరకు హిమాన్షు మొక్క నాటారు. నానమ్మ శోభ, మాతృమూర్తి, కేటీఆర్ సతీమణి శైలిమ, అమ్మమ్మ శశికళ, వినోదమ్మ, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ సహా పలువురు కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# మోదీ అంటేనే మోసం

- పదేళ్లుగా ఏపీకి దగా చేస్తున్నారుప్రత్యేక హోదా ఇవ్వలేదు
- వైసీపీ పూర్తిగా బీజేపీకి తొత్తు
- వైసీపీకి వైఎస్ఆర్‌కు బంధం లేదు
- విశాఖ ఉక్కును జగన్ పట్టించుకోలేదు: పీసీసీ అధినేత్రి షర్మిల

**తెలంగాణవీణ,విజయవాడ,జులై 12**: నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు వందల కోట్లు వచ్చి ఆదుకున్నారని, కానీ, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. మేం మోదీతో మాట్లాడతాం ప్రైవేటీకరణ కాకుండా ఒప్పిస్తాం అని ఇప్పుడు టీడీపీ వాళ్లు మాట్లాడుతున్నారని

వివరాలు 2లో




## చిన్న, సన్నకారు రైతులను

# ఆదుకుంటాం

- వ్యవసాయానికే తొలి ప్రాధాన్యంఎంత అవకాశం ఉంటే అన్ని నిధుల కేటాయిస్తాం
- రైతుల మేలు కోసమే అభిప్రాయసేకరణ
- రాజకీయ పార్టీల నుంచి కూడా వినతులు తీసుకుంటాం
- అసెంబ్లీలో చర్చించి, రైతు భరోసాకు విధివిధానాలు రూపొందిస్తాం
- వనపర్తి రైతు భరోసా వర్క్ షాప్‌లో మంత్రి తుమ్మల



## రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా పొదెం వీరయ్య




**తెలంగాణవీణ,హైదరాబాద్,జులై12:** హైదరాబాద్‌లోని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబులతో పాటు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు,7 మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తిహార్ జైల్లో కేజ్రీవాల్ ఉన్నారు.ఢిల్లీ మద్యం విధానం మనీలాండరింగ్ కేసులో ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్ పై విచారణ జరిపింది. కేజ్రీవాల్, ఈడీ వాదనల అనంతరం మే 17న తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఆ తరవాత జూన్ 20న కేజ్రీవాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేయగా మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది.

## 16న రేవంత్‌తో ఉన్నతస్థాయి అధికారుల మీటింగ్

**- హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లుఅజెండా విడుదల చేసిన ప్రధాన కార్యదర్శి**



**తెలంగాణవీణ,హైదరాబాద్,జులై 12:** సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈనెల 16న సచివాలయంలో కీలక సమావేశం జరగనుంది.జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహించే రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌లో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దీనికి సంబంధించిన అజెండాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి ఖరారు చేశారు. మొత్తం 9 అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లను సీఎస్ ఆదేశించారు. అజెండాలోని అంశాలివే.. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం, ఆరోగ్యం- సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం,మహిళా శక్తి,విద్య, శాంతిభద్రతలు, డ్రగ్స్ నిర్మూలన క్యాంపెయిన్.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం.. ఉక్కపోతకు ఉపశమనం..

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 12:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయ ంత్రం వర్షం కురిసింది. గత రెండు రోజుల నుంచి ఎండలు దంచికొడుతుం డటంతో.. ఉక్కపోతతో నగర వాసులు ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం సాయంత్రం చల్లని వాతావరణం ఏర్పడింది. ఇక వర్షం కురియడంతో నగర వాసులకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలిగింది. గుండ్లపోచంపల్లి, బహదూర్‌పల్లి, పేట్‌బషీరాబాద్, సుచి త్ర, జీడిమెట్ల, కొంపల్లి, సూరారంతో పాటు సికింద్రాబాద్, బోయి న్‌పల్లి, బేగంపేట్, సనత్‌నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, మాదా పూర్, కొండాపూర్, గచ్చిబౌలి, మెహిదీపట్నం, బంజారా హిల్స్, ఉప్పల్, తార్నాక, హబ్సిగూడ ప్రాంతాల్లో వర్షం కురిసింది. మేడ్చ ల్ మల్కాజ్‌గిరి జిల్లాలో భారీ వర్షం కురిసింది. యాదాద్రి భువన గిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో అక్కడక్కడ వర్షం కురిసింది.



# ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే 'హైడ్రా'

(మొదటి పేజీ తరువాయి)

పునర్ వ్యవస్థీకరించాలన్నారు.కొత్తగా ఏర్పడుతున్న 'హైడ్రా' విభాగంలో ఏయే స్థాయి అధికారులుండాలి.. ఎంతమంది సిబ్బంది ఉండాలి.. ఏయే విబాగాల నుంచి డిప్యుటేషన్ మీద తీసుకోవాలి.. ఎక్కడెక్కడ జోనల్ కార్యాలయాలను నెలకొల్పాలి.. ప్రజలకు నిత్యం కనెక్టివిటీలో ఉండడానికి అనుసరించాల్సిన విధానం.. తదితర అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 2 వేల చ.కి.మీ. పరిధిలో హైడ్రా పని చేయాల్సి ఉంటుందని, ఆ పని విభజనకు వీలుగా సిటీలో ఇప్పుడున్న జోన్ల తరహాలో భౌగోళిక పరిధిని నిర్దేశించాలని సీఎం సూచించారు. హైడ్రాకు ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని అవసరాన్ని బట్టి పరిశీలించాలన్నారు. ఈ నెల చివర్లో జరిగే అసెంబ్లీ సమావేశాల నాటికి ముసాయిదా తయారు కావాలన్నారు.విపత్తుల నిర్వహణతో పాటు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, చెరువులు, నాలాల కబ్జాలకు అడ్డుకట్ట వేయటం, ఆక్రమణలను తొలిగించటం, అక్రమ నిర్మాణాలు, నిబంధనలను పాటించని ఫ్లెక్సీలు, హోర్డింగ్లు, ప్రకటనల తొలగింపు, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్తు సప్లై తదితర అంశాలపైనా 'హైడ్రా' కీలకంగా వ్యవహరించేలా విధుల అప్పగింత ఉంటుందన్నారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య నిత్యం సమన్వయం ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో కనిపిస్తున్న అనధికారిక హోర్డింగులు, ఫ్లెక్సీలు తొలగింపుతో పాటు జరిమానా వసూలు బాధ్యతను హైడ్రాకు బదలాయించాలన్నారు. నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినంగా ఉండేలా అధ్యయనం చేయాలని అధికారులకు నిర్దిష్టంగా సూచించారు.గతంలోనే 'హైడ్రా' ఏర్పాటుపై వివిధ విభాగాల అధికారులతో ప్రాథమిక స్థాయిలో చర్చించి సూచనలు చేసిన సీఎం రేవంత్.. వీలైనంత తొందరగా ఈ వ్యవస్థ పనిచేయడం ప్రారంభించేలా కసరత్తును ముమ్మరం చేశారు. సిటీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పలు విభాగాల సమన్వయంతో పటిష్టవంతంగా పనిచేయడమే లక్ష్యంగా ఈ కొత్త మెకానిజం రూపుదిద్దుకుంటున్నారు. విభాగాల మధ్య ఇంతకాలం సమన్వయం లేకపోవడంతో జరిగిన జాప్యాన్ని దృష్టిలో పెట్టుకుని అలాంటిది రిపీట్ కాకుండా కొత్త వ్యవస్థకు ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నది. హైడ్రా విధివిధానాలపై సమీక్ష సందర్భంగా చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, జీహెచ్ఎంసీ ఈవీడీఎం కమిషనర్ రంగనాథ్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# గాంధీ భవన్, తెలంగాణ భవన్‌లు రెండు ఒక్కటే..: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందన్నారు. ఈ రాష్ట్రం లో మార్పు రావాలి అంటే, తెలంగాణ అభివృద్ధి చెందాలి అంటే, అమర వీరుల ఆకాంక్షలు నెరవేరాలంటే బీజేపీ మాత్రమే అధికారంలోకి రావాలన్నారు.**ఒక్క బెల్ట్ షాపు మూయలా...** ఏడు నెలలో ఒక్క బెల్ట్ షాప్ ను కూడా తొలగించలేదు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. ఈ ప్రభుత్వం కి దిశ దశ లేదన్నారు. భూములు, మద్యం అమ్మడం, అప్పులు తేవడం అన్నారు. బీఆర్ఎస్, మజ్లిస్ తో కుమ్మక్కు అయినట్టే కాంగ్రెస్ మజ్లిస్ తో కుమ్మక్కు అయిందన్నారు. మజ్లిస్ కనుసన్నల్లో నే ఈ రెండు పార్టీ లు పని చేస్తాయన్నారు. తెలంగాణ ను వ్యతిరేకించిన మజ్లిస్ తో కాంగ్రెస్, బీఆర్ఎస్ లు అంట కాగుతున్నాయన్నారు. బీజేపీ నీ విమర్శించే నైతిక హక్కు ఈ పార్టీలకి లేదన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగితే దానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ లే బాధ్యత వహించాలన్నారు. ఎంఐఎం సభ్యుడు పాలస్తీనా కి జై కొట్టారని, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు సిగ్గుండాలన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరు కాగా రాష్ట్రానికి చెందిన మరో కేంద్రమంత్రి బండి సంజయ్, ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# చిన్న, సన్నకారు రైతులను ఆదుకుంటాం

- వ్యవసాయానికే తొలి ప్రాధాన్యంఎంత అవకాశం ఉంటే అన్ని నిధుల కేటాయిస్తాం
- రైతుల మేలు కోసమే అభిప్రాయసేకరణ
- రాజకీయ పార్టీల నుంచి కూడా వినతులు తీసుకుంటాం
- అసెంబ్లీలో చర్చించి, రైతు భరోసాకు విధివిధానాలు రూపొందిస్తాం
- వనపర్తి రైతు భరోసా వర్క్ షాప్‌లో మంత్రి తుమ్మల



**తెలంగాణవీణ,మహబూబ్‌నగర్,జులై 12:**చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వనపర్తి కలెక్టరేట్‌లో రైతు భరోసా విధివిధానాలపై రైతుల నుంచి అభిప్రాయసేకరణకు రైతు భరోసా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

### వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం

వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంత అవకాశం ఉంటే అంత ఎక్కువ నిధులు వ్యవసాయరంగానికి కేటాయిస్తామన్నారు. రైతు భరోసా పథకం పేద, సన్నకారు రైతులకు ఆదుకునే విధంగా విధివిధానాలు రూపొందించాలని, ఎక్కడో నాలుగు గోడల మధ్య ఉండి రూపకల్పన చేయకుండా ప్రజాక్షేత్రంలో రైతులు అభిప్రాయాలు సేకరిస్తున్నామని అన్నారు.అందరూ నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు.

### అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చ

రైతుల అభిప్రాయాలు తీసుకున్న త్వరాత, రాజకీయ నాయకుల అభిప్రాయాలు తీసుకుంటామన తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా విధివిధానాలు రూపొందిస్తామని చెప్పారు.

### రెచ్చగొట్టే మాటలు తిప్పికొట్టాలి

రైతులను రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి మాటలను తిప్పికొట్టాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు. రైతు భరోసాపై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, లోక్‌సభ సభ్యుడు మల్లు రవి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి , కలెక్టర్ , వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

# వాహనాలకు బ్లాక్ ఫిలిమ్ ఉంటే కేసు నమోదు.. ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 12 :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బ్లాక్ ఫిలిమ్ అద్దాలతో తిరిగే వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగు రోజుల వ్యవధిలో 1007 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ వెల్లడించారు.వాహనాలకు బ్లాక్ ఫిలిమ్‌లు వేసుకొని తిరగడంపై నిషేధం ఉందన్నారు. వాహనాల ముందు విండోకు 70 శాతం వెలుతురు వచ్చే విధంగా, వెనుక విండోకు 50 శాతానికి తక్కువ కాకుండా వెలుతురు వచ్చే విధంగా తయారు చేయాలని నిబంధనలున్నాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బ్లాక్ ఫిలిమ్‌ను తొలగించడంతో పాటు రూ. 1000 జరిమానా విధిస్తున్నట్లు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

# మోదీ అంటేనే మోసం

(మొదటి పేజీ తరువాయి)

మరి మోదీ ఒప్పుకోకపోతే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారా? అని షర్మిల టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు."ఏ మోదీతో మాట్లాడతారు? మోదీ మనల్ని పది సంవత్సరాలుగా మోసం చేస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని మోదీ 2014లో తిరుపతిలో మాటివ్వలేదా? ఈ పదేళ్లలో మోదీ ఒక్క వాగ్దానమైనా నిలబెట్టుకోగలిగారా? ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోర్టులు, రాజధాని ఇలా ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా? మరి అదే మోదీ మీద మాకు నమ్మకం ఉంది. ఆదుకుంటారు అని టీడీపీ వాళ్లు చెబుతున్నారు. రాత్రి పడిన గుంతలోనే పగటిపూట కూడా పడతారా? అనేది టీడీపీ ఆలోచించుకోవాలి. ప్రజలకు ఏం చెప్పి అధికారంలోకి వచ్చారో టీడీపీ నేతలు ఒకసారి పరిశీలన చేసుకోవాలి" అని షర్మిల అన్నారు.

### మోదీ అంటేనే మోసం

మోదీ అంటేనే మోసం. మోదీ అంటేనే వెన్నుపోటు. మోదీ పదేళ్లుగా ఏపీకి వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారు. అలాంటి మోదీ చేతుల్లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను పెట్టడం దారుణమని షర్మిల ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి జగన్ కూడా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ తన తండ్రికి ఇష్టమైన ప్రాజెక్ట్ అని తెలిసి కూడా, ఆ ప్లాంట్ ను కాపాడేందుకు ఒక్క చర్య కూడా తీసుకోలేదన్నారు. స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందని ఆయా సంఘాలు వచ్చి జగన్ ను కలిస్తే అయ్యో, నష్టాల్లో ఉందా అని జగన్ అన్నారే తప్ప, చేసిందేమీ లేదన్నారు.ఇప్పుడు చంద్రబాబు తన వాళ్లతో గందరగోళం సృష్టించే ప్రకటనలు ఇప్పిస్తున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు మాట్లాడాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు ఢిల్లీలో కూటమి పెద్దలందరితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయబోవడం లేదు అని చెప్పాలని షర్మిల డిమాండు చేశారు.

# నదుల్నీ మొక్కుతాం.. చెత్త కుమ్మరిస్తాం!

- ఇదేం తీరో అర్థం కావటం లేదు ఎక్కడ చూసినా చెత్తే చెత్త
- ఇక మీదట చెత్తతోనే సంపద సృష్టిద్దాం
- ఇప్పటికే 101 గ్రామాల్లో ?2600 కోట్ల ఆదాయం వచ్చింది
- ప్లాస్టిక్ కవర్లతో ఆవులు చనిపోతున్నాయి
- ప్రతి రోజూ రెండు సార్లు చెత్త సేకరిద్దాం
- పిఠాపురంలో పైలెట్ ప్రాజెక్టు
- సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష



**తెలంగాణవీణ,విజయవాడ ప్రతినిధి,జులై 12:**నదులను దైవ స్వరూపాలుగా కొలవడం మన సంప్రదాయం, గోమాతను పూజిస్తుంటాం, కానీ వాటి సంరక్షణకు చర్యలు తీసుకోబోమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పూజలు చేయడంతో పాటు వాటిని పవిత్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈమేరకు శుక్రవారం పంచాయతీరాజ్ కార్యాలయంలో పవన్ కల్యాణ్ అధికారులతో భేటీ అయ్యారు. సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై సమీక్ష జరిపారు. అనంతరం ఈ అంశంపై మాట్లాడుతూ.. చెత్త నిర్వహణ విషయంలో ప్రభుత్వపరంగా తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. రోజుకు రెండుసార్లు ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించి, ప్రాసెసింగ్ సెంటర్ కు పంపించే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.ఈ విషయంలో ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా చెత్త నిర్వహణ అధ్వానంగా ఉందన్నారు. పంట కాలువలు, నదులను డంపింగ్ యార్డులుగా మార్చేశారని చెప్పారు. చిన్నపాటి నీటి కుంటలు ఉన్నచోటును కూడా చెత్తతో నింపేశారని అన్నారు. నదులకు మొక్కుతూ, దైవంగా కొలుస్తూ మళ్లీ అందులోనే చెత్తను కుమ్మరించడం సరికాదని చెప్పారు. ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పారేయడం వల్ల గోవులు వాటిని తిని చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దీనికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ చెప్పారు. లేదంటే భవిష్యత్ తరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

### పిఠాపురంలో పైలట్ ప్రాజెక్టు

పనికిరాని వస్తువులతోనూ సంపద సృష్టించవచ్చని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. ఊడ్చి పడేసిన చెత్త నుంచి కొత్త సంపద సృష్టిస్తామని చెప్పారు. ఇంటింటికీ తిరిగి రోజుకు రెండుసార్లు చెత్తను సేకరించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆపై దానిని ప్లాంట్ లో ప్రాసెస్ చేసి సంపద సృష్టిస్తామని వివరించారు. తొలుత దీనిని పిఠాపురం నియోజకవర్గంలో ప్రారంభిస్తామని, ఫలితాలు చూసి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా దీనిని బాధ్యతగా తీసుకుని సహకరి ంచాలని కోరారు.మాస్టర్ ట్రైనర్స్‌ను ముందు రెడీ చేసి.. వాళ్ల ద్వారా రాష్ట్రం మొత్తం శిక్షణ ఇస్తామని పవన్ కల్యాణ్ చెప్పారు. రాష్ట్రంలోని 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్ల ఆదాయం సమకూరిందని పవన్ కల్యాణ్ చెప్పారు. రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకెళతామని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్ల వెంబడి కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.



## ఆర్థిక చేయుతనందించిన బాల్య మిత్రులు

**తెలంగాణవీణ,ఇనుగుర్తి,జూన్12:** గత తొమ్మిది రోజుల క్రితం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వేముల వెంకటయ్య గౌడ్ మృతి చెందటంతో వారి చిన్న కుమార్తె వేముల పద్మ పదవ తరగతి 2001-2002 బ్యాచ్ మిత్రులు వెంకటయ్య చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ రూ.4100 లు ఆర్థిక సహాయం వెంకటయ్య కుమారులు భిక్షపతి,రమేష్ సమక్షంలో పద్మకు అందజేశారు. పద్మ బాల్య మిత్రులు మాట్లాడుతూ... వారి క్లాస్మేట్ లల్లో ఏ ఆపద జరిగిన తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేస్తూనే వస్తున్నారని తెలియజేస్తూ,భవిష్యత్ లో కూడా ఈ ఆనవాయితీని కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటికంటి మధు,బోల్ల అశోక్, కమటం హైమ,సట్ల వెంకన్న,గోపందాస్ సురేందర్,కొట్టం శ్రీకాంత్,కొట్టం కమలాకర్,బోనగిరి సాంబయ్య,జుబేదా, దేవులపల్లి సునీల్,జాటోత్ నవీన్,రజిత లు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- దద్దరిల్లిన మహబూబాబాద్ కలెక్టర్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...అడ్డుకున్న పోలీసులు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

**తెలంగాణవీణ,కొరవి,జూలై12:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివేకానంద సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు వేలాది మందితో భారీ ర్యాలీ




నిర్వహించారు.అనంతరం పోలీసులు అడ్డుకున్నారు.కలెక్టరేట్లో




ఏఓ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య,సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి,వీరెందర్,గుండ్ల రాకేష్, కాళ్యాణ్, వంశీ,సంజు,వివివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాయిగూడెం ప్రాథమి కోన్నత పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణి

- దాత సహకారం మరువలేనిది
- ప్రధానోపాధ్యాయులు అంగోత్ భద్రయ్య

**తెలంగాణవీణ,చెన్నారావుపేట,జూలై12:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎల్లాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధాన అధ్యాపకులు అంగోత్ భద్రయ్య చేతుల మీదిగా ఉచిత నోట్ బుక్స్ పంపిణి జరిగింది.ఈ నోటు బుక్స్ లు ఎల్లాయిగూడెం వాస్తవ్యులు మంచాల సదయ్,భాషాబోయిన రమేష్ సహకారంతో లభించినవి. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ.. గ్రామములో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులో ఉన్న



ఇబ్బందులను గుర్తించి తన వంతుగా సహకారం ను అందించడానికి ముందుకు వచ్చి 200నోటు బుక్స్ ను ఎల్లాయి గూడెం వాస్తులు మంచాల సదయ్య, అందించాదని అభినందిం చారు. పిల్లలు వీటిని చక్కగా సద్వినియోగించుకొని కోరారు. చదువులో మరింతగా రాణించాన్నారు.విదార్థులకు మరిన్ని సదుపాయాలు అందించాలని దాతలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు కుమార స్వామి, రాణి,సత్యనారాయణ, స్వామి, యాకయ్య,పావని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**తెలంగాణవీణ,పెద్దవంగర,జూలై12:** పెద్దవంగర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో తొమ్మిది సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీ అయిన గుర్రం శేఖర్ కి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనంగా వోడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా వచ్చేసిన చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, పాఠశాల హెడ్ మాస్టర్ సతీష్ లు మాట్లాడుతూ.. ఉద్యోగి కి బదిలీలు సహజమన్నారు.అంకిత భావం తోపనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందన్నారు.శేఖర్ సమయపాలన విధులను సమర్ధవంతం గా చేసే వారని కొనియాడారు. ఉత్తమ భోధన తోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్ష పాఠశాల కమిటీ చైర్మన్ కళ్యాణి,ఉపాధ్యాయులు సోమరపు ఐలయ్య,యాకుబ్ పాషా,మురళి,ప్రభాకర్ బాలరాజు,ఎర్ర వెంకన్న, జనార్ధన్,అజయ్,మాజి సర్పంచ్ చిలుకమ్మ, అంగన్వాడీ టీచర్ మమత గ్రామస్థులు,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారాత్వరగా విచారణ
- హత్యకు సహకరించిన వారికి కూడా కఠిన శిక్ష పడేలా చర్యలు - ప్రభుత్వం భాధ్యతతో ఉద్యోగాలు - ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం

**తెలంగాణవీణ,చెన్నారావుపేట,జూలై12:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని 16 చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది దాడి లో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించి వారికి మనో దైర్యం కల్పించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... హంతకుడు ప్రేమోన్మాది నాగరాజును ప్రభుత్వం పరంగా ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడే విదంగా చూస్తామని అన్నారు.అలాగే హత్యకు సహకరించిన వారి కి కూడా కఠిన శిక్ష పడేలా ఏర్పాటు చేస్తామని అన్నారు.అలాగే తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరుపున ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల ఇరవై ఐదువేల రూపాయలు అందిస్తామని.ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు వారి రక్షణకు ప్రభుత్వం భాద్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిసామని నిందితునికి వెంటనే శిక్ష పడేలా చూస్తామని ప్రభుత్వం పిల్లలకు అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో



నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమస్తా సంఘం నూతన కమిటీ ఎన్నిక

**తెలంగాణవీణ,కేసముద్రం,జూలై12:** ఐఎఫ్టియు అనుబంధ కేసముద్రం గుమస్తాల సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు ముత్యాల శివకుమార్,రాష్ట్ర నాయకుడు శివారపు శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ ఆవరణలో ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షునిగా బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆరెపు మధు,సిరికొండ శ్రీకాంత్, సహాయ కార్యదర్శిలుగా లెక్కల దేవేందర్ రెడ్డి, బానోత్ హన్మ, కోశాధికారిగా ఆకారపు రవీంద్రా చారి, గౌరవ సలహాదారులుగా బైరు శ్రీనివాసులు, యాకయ్య, బొల్లు చంద్రయ్య, కూన సారయ్య, ముత్యాల స్వామి లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గుమస్తాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీలో తమకు బాధ్యతలు అప్పగించిన ందుకు సహకరించిన గుమస్తా సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## నాకు జరిగిన అన్యాయానికి ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదు

- బాధితుడు మాలోతూ సురేష్



**తెలంగాణవీణ,తొర్రూర్ ,జూలై12:** తొర్రూర్ మండలం వెలికట్ట గ్రామ శివారు సన్నూర్ తండకు చెందిన బాధితుడు ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి సంఘం నాయకుడు మాలత్ సురేష్ గత రెండు రోజుల కింద సోషల్ మీడియాలో వచ్చిన మెసేజ్ ఆధారంగా స్థానిక ఎమ్మెల్యే పిఏ,తొర్రూర్ ఎస్సై తీవ్రంగా కొట్టారని వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయగా నేడు స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్వి రెడ్డి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి విషయం తెలుసుకొని సురేష్ కు అన్ని విధాల ఆదుకుంటామని ఆయనకు జరిగిన అన్యాయంపై చర్యలు తీసుకుంటామని సురేష్ కు హామీ ఇవ్వడంతో తనకు నమ్మకం కలిగిందని తను శుక్రవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.... తనకు ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం న్యాయం జరుగుతుందని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నాని అన్నారు.నియోజకవర్గ సమస్యల పై మాత్రమే మాట్లాడాను తప్ప ఎమ్మెల్యే పై ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు.దీనికి కొంతమంది వేరే విధంగా వాడుకోవాలని చూస్తున్నారని సురేష్ విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. కావున తనకు న్యాయం చేస్తారని ఎమ్మెల్యే పైన పూర్తి విశ్వాసం నమ్మకం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ నాయక్, తొర్రూర్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి,సురేష్ నాయక్,రాయపర్తి ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్,సీనియర్ నాయకులు సమ్మన్న కిషన్,రాము, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి 15 కుటుంబలు కాంగ్రెస్‌లో చేరిక

- బయ్యారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ కు భారీ షాక్
- జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక
- పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**తెలంగాణవీణ,బయ్యారం,జూలై12:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కొత్తపేట - గంధంపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు చల్లా రవి,పెనుగొండ జగన్,చల్లా ఉపేందర్ కుటుంబాలతో పాటు మరో పదిహేను కుటుంబాలను భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో కష్టపడి పనిచేసిన తమకు ఎటువంటి న్యాయం జరగలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న ప్రజాపాలనకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,మాజీ వార్డ్ మెంబర్ చల్ల సురేష్, కాంగ్రెస్ నాయకులు పెనుగొండ పుల్లయ్య బొమ్మకంటి రాంబాబు,కొల్లిపాక రవి,పసుపులేటి సతీష్, బానోతు రాజు,చల్ల వెంకన్న,బత్తుల రమేష్, పెనుగొండ సన్నీలు పాల్గొన్నారు.



# భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

- ప్రదర్శనతో కలెక్టర్ ముట్టడికి కదంతొక్కిన విద్యార్థులు - ప్రభుత్వాలు మారిన ఉపకార వేత(నా)లు తీరావా..? - రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి - తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి - ఫీజులు విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు - దద్దరిల్లిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ... - ముట్టడితో దిగొచ్చిన జిల్లా కలెక్టర్ - జిల్లా ప్రత్యేక అధికారి కేశురాంకి వినతి పత్రం









**తెలంగాణవీణ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా :** తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు,ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు అన్నారు.రాష్ట్రంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు .ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.... గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి.కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019- 2020 - 800 కోట్లు, 2020-2021 -2356 కోట్లు,2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నా,ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదన్నారు .ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి నెలకొందన్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు.తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా SFI జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.....స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు,వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కోన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ ఆయా మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదు. అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుండి దరఖాస్తులు తీసుకోని ప్రభుత్వం పరిశీలన చేయాలి. పరిశీలనలో అర్హులు అని తెలితే ముందే 25శాతం చెల్లించాలి, అకడమిక్ ఇయర్ మధ్యలో 50శాతం, మిగిలిన ఫీజులు సంవత్సరం చివర్లో చెల్లించాలి.కానీ ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడం లేదు. విద్యార్థి దరఖాస్తు చేసుకోని తన కోర్సు ముగిసే వరకు కూడా ఫీజులు విడుదల చేయడం లేదు,ఫలితంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివే పరిస్థితి లేకుండా పోతుంది.రాష్ట్రం, జిల్లా లో అత్యధికంగా బి.సి. ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఎక్కువ ఫీజులు బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది.డబ్బులు చెల్లించలేని విద్యార్థులు సర్టిఫీకెట్స్ కళాశాలలో వదిలేసి చదువులకు స్వస్తి చెప్పి ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తున్నారు .అందుకే తక్షణమే ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు అరుణ్, వంశీ, మనోజ్ సహాయ కార్యదర్శిలు కిరణ్, అవినాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సుబ్బు, బాలు, అజయ్, శ్రీనివాస్, తేజ, ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దరిదోపిడీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్..

- అపరిచిరును నమ్మవద్దు ఏసీపీ జగన్




**తెలంగాణ వీణ/ఓయూ:** ఇస్రో రిటైర్డు సైంటిస్టు సెల్ఫోన్ను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు చాకచక్యంగా రికవరీ చేశారు. చోరీకి పాల్పడిన దుండగున్ని ఆరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ మేరకు శుక్రవారం ఓయూలోని ఏసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ రాజేందర్ తో కలిసి ఏసిపి జగన్ వివరాలను వెల్లడించారు.తార్నాక స్ట్రీట్ నెంబర్ లో నివాసం ఉంటున్న ఇస్రో రిటైర్డు సైంటిస్టు గోపాల్(65) ఈ నెల 6న రాత్రి బెంగుళూరుకు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్కు చేరుకున్నాడు. అయితే బెంగుళూరు రైలు ఆలస్యంగా ఉందని తెలుసుకుని అదే రాత్రి 11 గంటల ప్రాంతంలో తార్నాకలోని ఇంటికి వెళ్లడానికి రైల్వే స్టేషన్ వద్ద ఆటో కోసం వేచి ఉన్నాడు. ఈ క్రమంలో బోయిన్పల్లికి చెందిన ఆంథోనీ ప్లెక్స్ ఖాన్(29) ప్రైవేట్ ఉద్యోగి, తన ఆక్టివాపై అక్కడికి వచ్చి నేను తార్నాక వైపు వెళుతున్నాను అక్కడే మిమ్ముల్ని డ్రాప్ చేస్తాను తనకు రూ 200 ఇవ్వాలనీ గోపాల్ను నమ్మించాడు. తార్నాకలోని గోపాల్ ఉంటున్న హ్యాపీ హెూమ్స్ ఆపార్టుమెంట్ వద్ద అతన్ని డ్రాప్ చేశాడు. దీనికి ప్రతిగా డబ్బులు చెల్లించే క్రమంలో ఆన్లైన్లో డబ్బులు పంపేందుకు ప్రయత్నించంగా ఫలించలేదు. దీంతో జేబుల్లోంచి డబ్బులు తీసి ఇచ్చే క్రమంలో ఆ దుండగుడు ఆంథోనీ ప్లెక్స్ ఖాన్ రిటైర్డు సైంటిస్టు చేతిలోని సెల్ఫోన్ను. రూ 1700 నగదును లాక్కొని ద్విచక్ర వాహనంపై పారిపోయాడు. లబోదిబోమంటూ గోపాల్ ఓయూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు శుక్రవారం దుండగుడు లాక్కెల్లిన సెల్ఫోన్ను విక్రయిస్తుండగా పట్టుకున్నారు. స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. అతని వద్ద నుంచి సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

# రాష్ట్రంలో హత్యాచారాలు పోలీసుల వేధింపులు అధిక మవుతున్నాయి

- ప్రజాపాలన లో ప్రజల సురక్షితంగా ఉన్నారా?
- బిఆర్ఎస్ పాలనలో నగరానికి దూరంగా రౌడి షీటర్స్
- నేడు ఖద్దరు చొక్కాలు ధరించి ఊళ్ళల్లో తిరుగుతున్నారు
- పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కామెంట్స్



**తెలంగాణ వీణ,చెన్నారావు(నర్సంపేట),జూలై12:** గతకొన్ని రోజులుగా రాష్ట్రంలో జిల్లాలో జరుగుతున్న హత్యలు,మానభంగాలు,పోలీస్ వేధింపులు అధికం అ య్యాయి సోషల్ మీడియాలో పోస్టు లు పెడితే కూడా పోలీస్ వాళ్ళు థర్డ్ డిగ్రీ చేస్తున్నారు.యువత పెడదోవ పడుతున్నారు. చెన్నారావుపేటలో నిన్నటి చింతల తండా ఉదంతం దారుణం.పోలీస్ వాళ్ళు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం లేదు.అనేక దారుణ సంఘటనలు జరుగుతున్నా రాష్ట్రానికి హెూమ్ మంత్రి లేకపోడం దురదృష్టం.సీఎం రేవంత్ రెడ్డి నే బాధ్యత వహించాలి.ఈ నెల 16వ తేదీన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సీఎం రివ్యూ మీటింగ్ ఉన్నట్లు తెలిసినది.ఆ రోజు జరిగే సమీక్షలో రాష్ట్రంలో,జిల్లాలో జరిగిన నేరాలపై సమీక్ష చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము.కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో సురేఖ,సీతక్క మంత్రులుగా 10 మంది ఎ మ్మెల్యేలు వున్నారు.కానీ ఆ 11 నెంబర్ ఎమ్మెల్యే అయిన కడియం శ్రీహరి ప్రవర్తన వేరేగా ఉన్నది.1600 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ఉమ్మడి వరంగల్ జిల్లాకు కెసిఆర్ ప్రభుత్వం వున్నప్పుడు తీసుకొచ్చాము టెండర్ అయిన పనుల ను ఆపివేస్తున్నారు.టెండర్ కానీ పనులను రద్దు చేస్తున్నారు.నాడు ఉమ్మడి జిల్లాకు స్థల్ ఎస్డిఎఫ్ నిధులు 250 కోట్లు వచ్చాయి. కానీ అభివృద్ధి జరగడం లేదు.తమ పార్టీ నాయకుల పైన కేసులు,పార్టీ నాయకులను లాక్కోవడం ఇదేనా ప్రజాపాలన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎస్సై,సీఐ, డీఎస్పీ లకు రెండు మూడు సార్లు పోస్టింగ్ లు ఇస్తూ వాళ్ళని మారుస్తారా తొర్రూర్ లో జరిగిన లాంటి ఘటనలు జిల్లా లో ఎక్కడైనా జరిగితే ఉమ్మడి వరం గల్ జిల్లా నాయకులం,కార్యకర్తలు ఇక నుండి మూకుమ్మడిగా అక్కడకి వెళ్తాము.డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయి. నగరంలో పారిశుధ్యం నిర్వహణ లోపించింది.నేడు ప్రతీ పోలీస్ స్టేషన్ వద్ద 100 మంది వుంటున్నారు.అధికార పార్టీ నాయకులు లేని సమస్యలు సృష్టించి తగాదాలు పెడుతున్నారు.జిల్లాలో ఎస్సై పోస్టింగ్ కి ఇంత సీఐ పోస్టింగ్ కి ఇంత డిఎస్పి పోస్టింగ్ కి ఇంత అని ఎమ్మెల్యేలు అడుగుతుంటే ఇలాంటి సంఘటనలే జరుగుతాయి.ఇక నుండి ప్రతీ గ్రామంలో అధికార పార్టీ ఇచ్చిన హామీలపై రోజుకొక సోషల్ మీడియా పోస్ట్ పెడతాము.ఇలాంటి పోస్టులు పెట్టడం కోసం ప్రత్యేక శిక్షణ కార్యాచరణ మా పార్టీ శ్రేణులకు ఇస్తాము.పేద కుటుంబాలకు అన్యాయం జరుగుతుంటే అధి కార పార్టీ ఎమ్మెల్యేలు ఏమి పీకు తున్నారు.మా పాలనలో రౌడి షీటర్స్ నగరానికి దూరంగా ఉంటే.నేడు ఆ రౌడీ షీటర్స్ ఖద్దరు చొక్కాలు ధరించారు.ఇదే వరంగల్ లో వచ్చిన మార్పు కెసిఆర్ కుటుంబం అవినీతి మయం అయితే కడియం శ్రీహరి కూడా అవినీతిలో ఉన్నట్టే జీవితం లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయను అని కడియం శ్రీహరి అన్నాడు.మొన్న టి ఎంపీ ఎన్నికల్లో తన బిడ్డకు ఓటు వేయనట్లున్నాడు. లా అండ్ ఆర్డర్ వైఫల్యం అవడానికి ప్రధాన కారణం కొంతమంది అసమర్థ పోలీస్అధికారుల కు పోస్టింగ్ లు ఇవ్వడము అని తెలియజేయడం జరిగింది.అంతే కాకుండా ప్రజల తరపున కొట్లాడుతాం కేసులను ఎదురుకుంటాం అని తెలియజేయడం జరిగింది.

## పుంజాల అలెఖ్యకు అభినందనల వెల్లువ



**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** తెలంగాణ రాష్ట్ర సంగీత ,నాటక అకాడమీ చైర్మన్ గా శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు రవీంద్రభారతిలో, బాధ్యతలను స్వీకరించిన డాక్టర్ పుంజాల అలేఖ్య వినయ్ కుమార్ నీ రవీంద్ర భారతి లోని ఆమె కార్యాలయంలో, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర బీసీ వికాస్ సమితి, రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, అశోక్ చారి, జోరాపురి అశోక్, సురేష్, చంద్రశేఖర్, వేణు, రాహుల్, శ్రీకాంత్, కుమార్, మహేష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం...



**తెలంగాణవీణ , కీసర :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోనీ శాంతి నగర్ కాలనీలో పురాతనమైన పులకుర్తి సత్తయ్య పులకుర్తి, పాపమ్మ వ్యవసాయం పొలం వద్ద ఉన్న మైసమ్మ అమ్మ గుడి పునర్నిర్మాణం కోసం నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రూ. 10 వేలు విరాళం అందించారు. పురాతన దేవాలయాను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉంద్నారు. కార్యక్రమంలో పూలకుర్తి నర్సింహా, సత్యంరాజు, చెంది శ్రీనివాస్, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

## రాచకొండ సిపిని కలిసిన పోలీస్ అధికారుల సంఘం

- సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట: రాచకొండ సీపీ -జి.సుధీర్ బాబు



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** రాచకొండ పోలీస్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన జి.సుధీర్ బాబు,ని పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి పరిష్కరిస్తానని సిపి హామీ ఇచ్చినారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతి

**తెలంగాణ వీణ/ఓయూ:** గుర్తు తెలియని ఓ వృద్ధుడు గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో గురు వారం జరిగింది. ఎస్ఐ కాశయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 4న దాదాపు 65 ఏళ్ల వృద్ధుడు ఓయూ పీఎస్ నుంచి మాణికేశ్వరనగర్ కమాన్కు వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని తీవ్ర గాయాలతో ఉన్న క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ ద్వారా చికిత్స కోసం గాంధీ హాస్పిటల్కు తరలించారు. పరిస్థితి విషమిం చి ఈ నెల 8న మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి

**- ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం**

**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం కూకట్ పల్లి క్యాంపు కార్యాలయం వద్ద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మరియు జిహెచ్ఎంసి సిబ్బంది తో కలసి కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటి ఆవరణలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉన్నచో అట్టి నీరును తనిఖీ చేసి పారబోయాలని అన్నారు. అట్టి నీటిలో దోమలు గుడ్లు పెట్టి గుడ్డు నుండి దోమగా రూపాంతరం చెందడానికి వారం రోజుల సమయం పడుతుంది. కాబట్టి ఈ వారం రోజుల లోపల ఆ దోమ యొక్క కాలా చక్రాన్ని మనం బ్రేక్ చేసి, దోమల ఉత్పత్తిని అరికట్టాలని సూచించారు. దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సుకు, ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, అదేవిధంగా ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసే



ఎంటమాలజీ సిబ్బందికి, ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి సర్కిల్ డిసి



కృష్ణయ్య, ఎస్ దబ్లూ యం. మోహన్ రెడ్డి, ఎ.యం.హెచ్.ఓ మమతా, ఎంటమాలాజీ ఏ.ఈ ఉష పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం - వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడదాం

**- వసుపతి ప్రణీత శ్రీకాంత్**



**తెలంగాణవీణ , కీసర :** దమ్మాయిగూడ మున్సిపల్ పరిది లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమం లో భాగంగా చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ,కమిషనర్ ఎస్ .రాజ మల్లయ్య , స్థానిక వార్డు కౌన్సిలర్ రామారం శ్రీహరి , దమ్మాయిగూడ బస్తి దావఖాన డాక్టర్ ఆకాంక్ష , మున్సిపల్ సిబ్బంది శుక్రవారం దమ్మాయిగూడ 18వ వార్డులో పర్యటించి వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్ లో పర్యటిస్తూ గృహాల వద్ద ఉన్న హౌజ్ లలోని నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని,మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను




తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. మురికి కాలువలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండుటకు ఆయిల్ బాల్స్ మరియు మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ వేయటం జరిగింది.ప్రతిరోజూ RP లు ఇంటింటికీ తిరుగుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి అవగాహన కల్పించాలన్నారు.ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు,టైర్ లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి



అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసుకోవాలన్నారు.ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు,టైర్ లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసుకోవాలన్నారు.వన మహోత్సవంలో భాగంగా RGK కాలని DRC సెంటర్ వద్ద మొక్కలను నాటి వాటికి నీరు పట్టడం జరిగింది. ప్రజలంతా కూడా తమ ఇళ్ళ వద్ద మొక్కలను నాటి సంరక్షించుకోవాలని ప్రతి రోజూ ఇంటి ఆవరణలో గల మొక్కలకు నీరు పట్టాలని తెలిపారు. పచ్చని మొక్కలతో కాలుష్యం తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ .రాజ మల్లయ్య , కౌన్సిలర్లు నాను నాయక్, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్ ,రామారం శ్రీహరి గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్స్ ,పార్టి నాయకులు కొత్త భాస్కర్ గౌడ్, కాలని ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సఫిల్ గూడా చెరువు సందర్శించిన గ్రేటర్ మేయర్ , కమిషనర్...



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** సఫిల్గుడా చెరువులో గుర్రపు డెక్క సుందరీకరణ ఏర్పాట్లు కోసం చర్యలు చేపడతామని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు.మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరిక మేరకు మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గుడా మినీ ట్యాంక్ బండ్ చెరువును , హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ,జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి సందర్శించి పరిశీలించారు. గత కొన్ని రోజులుగా పట్టువదలని విక్రమార్కుడిలా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సఫిల్ గుడా చెరువును సుందరీకరణ చేయాలి, చెరువులో మురికి నీరు కలవకుండా ఏర్పాట్లు చేయాలి, గుర్రపు డెక్క నిర్మూలన వంటి సమస్యలపై జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశాలలో నిరసన వ్యక్తం చేస్తూ ప్రస్తావించారు. ఆయన డిమాండ్ మేరకు శుక్రవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు జిహెచ్ఎంసి కమిషనర్ ఇక్కడ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రవణ్ ఇక్కడ ఉన్న పరిస్థితులను దీనివలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు కులంకుశంగా వివరించారు. వెంటనే ఇక్కడ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఎంటమాలది డిప్యూటీ కమిషనర్ గైర్హాజర్ తో మేయర్ ఆగ్రహం సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ చెరువును గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి సందర్శించి పరిశీలించారు. ఎంటమాలజీ విభాగం, డిప్యూటీ కమిషనర్ గైరహాజర్ కావడంతో మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి నోటీసులు ఇవ్వాలని కమిషన్కు ఆదేశించారు. అక్కడ సమస్యలను మేయర్ కు కార్పొరేటర్ శ్రవణ్క వివరించారు. త్వరలో సమస్యకు పరిష్కారం చేస్తామనే మేయర్ హామీ ఇచ్చారు.



# ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి



**తెలంగాణవీణ, కీసర:** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి భాద్యతగా గుర్తించి మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషిచేయాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి పితుపునిచ్చారు . శుక్రవారం 4 వ వార్డు శేషాద్రి నగర్ లో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ ఇంటింటి మొక్కల పంపిణీ చెశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆరు మొక్కలు తమ వంతుగా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్ , 4వ వార్డ్ కౌన్సిలర్ బుద్ధవరం తిరువెంగళ లక్ష్మి , మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్ , డిప్యూటీ ఇంజనీర్ సుదర్శనం , రఘు , కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివాజీ ఆద్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**తెలంగాణవీణ,కూకట్ పల్లి:** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా,బండి సంజయ్ కుమార్ శిష్యుడు ,ఆల్విన్ కాలని డివిజన్ బిజెపి నాయకుడు శివాజీ కస్తూరి ఆద్వర్యంలో ,ఎల్లమ్మ బండలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు,గాజుల రామరం కార్పొరేటర్ రావుల శేషగిరి, కుమార్ యాదవ్, రామరాజు,కేశవరావు,వీరా చారి,శేఖర్ యాదవ్ లు పాల్గొని ,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి నాయకులు ,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిద్దాం!!

**- మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ...**

**తెలంగాణవీణ , కీసర :** ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిద్దాంమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి సుచించారు . శుక్రవారం 20 వ వార్డు లోని దాయరుకుంట చెరువు నందు ఫ్రై డే "డ్రై డే" లో భాగంగా దోమల నివారణకు చెరువులో ఆయిల్ బాల్స్ , తెమోపాస్ స్ప్రే చెశారు ..ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధులను నివారణకు దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు మంచి నీటి నిల్వ ఉండే ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు నీటి తొట్లు పాత టైర్లు మొదలగు వాటిని ప్రతి శుక్రవారం ఒక సారి ఖాళీ చేసి వాటిని పొడిగా ఉంచాలని , పాత టైర్లు, డబ్బాలు, పాత్రలు, ఇంటి పరిసరాలలోకి వచ్చే మున్సిపల్ చెత్తబండికి అందించాలని కోరారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలన్నారు . ఇంట్లో గల సెప్టిక్ ట్యాంక్ పైపులకు జాలి పెట్టుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్ , 20వ వార్డ్ కౌన్సిలర్ అన్నమరాజు సుమిత్ర సురేష్ ,మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్ , డిప్యూటీ ఇంజనీర్ సుదర్శనం రఘు, సానిటరీ ఇన్స్పెక్టర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

**- జెడ్‌సి అపూర్వ చౌహాన్‌ను కోరిన కాంగ్రెస్ నాయకులు**





**తెలంగాణ వీణ, కూకట్ పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి, శుక్రవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రమేష్ నియోజకవర్గంలో కొత్తగా చేపట్టబోయే పనులను ఇప్పటికే జరుగుతున్న పనులను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాన్ని అభివృద్ధి కోసం కేటాయించిన రూ 10 కోట్ల నిధులను వివిధ పనుల కోసం కేటాయించినట్లు రమేష్ వివరించారు. ఫతేనగర్ బాలానగర్ అల్లాపూర్ డివిజన్ల లో నాలాల పక్కన ఉన్న బస్తీల్లో వరద ముంపు ప్రమాదం పొంచి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నాలాల్లో పూడిక తీయాల్సిన అవసరం ఉందన్నారు, వర్షాకాలం సందర్భంగా గుర్రపు డెక్క తొలగింపు, దోమల నిర్మూలన, శానిటేషన్ పై దృష్టి సారించాలన్నారు. ఎర్రగడ్డ నుండి మోతి నగర్ వరకు రహదారిని విస్తరించాలని కెపిహెచ్బి కాలనీ 9వ ఫేస్ లో ఉన్న మున్సిపల్ స్థలంలో ఫంక్షన్ హాల్ ను నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు, మూసాపేట పరిధిలోని చెరువుల కబ్జాలను నిరోధించి ప్రభుత్వ స్థలాలకు రక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాము ప్రస్తావించిన సమస్యలన్నింటిపై కమిషనర్ సానుకూలంగా స్పందించడంపై రమేష్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు తూము వేణు, శేరిసతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , పుష్ప రెడ్డి ,లక్ష్మయ్య, రాఘవేంద్ర, సునీల్ యాదవ్ ,తూము సంతోష్ ,డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కృష్ణ రాజ్ పుత్, మోయినుద్దీన్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మధు గౌడ్ ,మేకల రమేష్ పాల్గొన్నారు.

# గుళ్ళు, మసీదుల, దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డి కి వినతి...



**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** వర్షం నీటిని ఇంకుడు గుంతల ద్వారా సంరక్షించడానికి,ఎప్పుడో వచ్చే వర్షాల కోసం ఎదురు చూడకుండా, మల్కాజిగిరి నియోజకవర్గంతో పాటు, హైదరాబాద్ లో ప్రతి నియోజకవర్గం, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఊర్లోనున్న వేలాది గుళ్ళు, మసీదుల ఎదుట కాళ్లు, చేతులు కడుక్కున్న నీళ్లు వృధాగా మోరీలకు పోకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటుచేసి నీటిని సంరక్షించడానికి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చే విధంగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని, శుక్రవారం మల్కాజిగిరికి చెందిన మానవసేవే మాధవసేవ ప్రతినిధులు మల్కాజిగిరి ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.మానవసేవే మాధవ సేవ ప్రతినిధి కుమ్మరి రాజు గుళ్ళు, మసీదుల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటుతో లక్షల లీటర్ల నీళ్లను సంరక్షించవచ్చుని, అదేవిధంగా ప్రతి అపార్ట్మెంట్లో వాష్ బేసిన్ లో పాత్రలు తోమే నీటిని కూడా ఒక ప్రత్యేక పైపులైన్ ద్వారా నీటిని ప్రతి అపార్ట్మెంట్లో ఇంకుడు గుంతలోకి పోయే విధంగా ప్రజలు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తే , ఎప్పుడో వచ్చే వర్షాల కోసం ఎదురు చూడకుండా నిత్యం మనం వృధాగా మోరీలోకి వదులుతున్న నీటిని తిరిగి భూమిలోకి పంపి బోర్ల ద్వారా తిరిగి వాడుకునే అవకాశం ఉందని అన్నారు. మల్కాజ్గిరి లో ఎక్కడ బోర్ వేసిన కనీసం వెయ్యి అడుగులు అయినా వెయ్యకుండా బోర్ ల నీళ్లు పడే అవకాశం లేదు. ఇలాంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సదరు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మల్కాజిగిరితో పాటు హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం అంతట అన్ని గుళ్ళు, మసీదుల, దగ్గర ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుండి ఒక (నూతన జీవోను) రూపొందించడానికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మె ల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి తప్పకుండా ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు దయాల్ రవి కుమార్, ఎన్వి రమణతోపాటు బిఆర్ఎస్ నాయకుడు రాము యాదవ్ పాల్గొన్నారు.



## సెక్రటేరియట్ అమ్మవారి ఆలయంలో బోనాల పండగ

**తెలంగాణ వీణ, హైదారాబాద్ :** తెలంగాణా సెక్రటేరియట్ లో నీ మహంకాళి.నల్లపోచమ్మ ఆలయంలో జీ ఏ బీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.వేద పండితులు వేద మంత్రాలు చదివారు.ఆలయంలో హోమం నిర్వహించారు.అనంతరం బోనాల తో ఊరేగించారు.సెక్రటేరియట్ లోని మూడవ అంతస్తులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని. జీ ఏ బీ ఆధ్వర్యంలో బోనాలు జరుపడం ఇదే మొదటిసారని సిబ్బంది మాణిక్ ప్రభు తెలిపారు. జాయింట్ సెక్రటరీ చిట్టి రానీ మలయిక యశోద నందిని సువర్ణ ఉదయ లక్ష్మి . శివలల్. సాయికిరణ్ శ్రీకాంత్. సుదర్శన్ .భిక్షపతి. కిరన్ ప్రభాకర్ శివాలల్ పండగను ఘనంగా జరుపుకున్నారు.

## గౌతమ్ నగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యుబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**- ఎంపీ ఈటెలకు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వినతి...**



**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి:** గౌతమ్ నగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ శుక్రవారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. దశాబ్ద కాలంగా గౌతమ్ నగర్ గేటు వద్ద నిత్యం గేటు పడుతుండడంతో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రయాణికులు అత్యవసర వాహనాలు గంటల తరబడి నిరీక్షిస్తున్నాయని తెలిపారు. రానున్న పార్లమెంట్ బడ్జెట్లో మాట్లాడి గౌతమ్ నగర్ రైల్వే గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కు కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే

**తెలంగాణవీణ ,మల్కాజిగిరి:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మల్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ లో గల సిద్ధార్థ పాఠశాలలో ఎంటమాలజీ విభాగం వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు అన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి అన్నారు.పారిశుధ్యం క్షీణించి దోమలు వృద్ధి చెంది విష జ్వరాలతో పాటు డెంగ్యూ, మలేరియా, అతిసారం, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది జిహెచ్ఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధుల నివారణ కై తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. ఎం టమాలజీ విభాగం అధికారులు, స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్ కూర మల్లేష్**

**తెలంగాణ వీణ, హైదరాబాద్:** పద్మశాలీలు అన్నిరంగాల్లో ముందుండాలని విద్యతో పాటు ఉన్నత పదవులు పొందాలని పద్మశాలీల సమస్యలు పరిష్కరించేందుకు,1994 లో రాజకీయాల్లోకి వచ్చానని పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్ కూర మల్లేశం తెలిపారు. బీ ఎస్ సి, బి ఈ డి.చదివి ప్రధానోపాధ్యాయులు గా పదవీ విరమణ పొందిన మల్లేష్ తార్నాక లో సంత ఖర్చులతో పద్మశాలి సంఘం నడుపుతున్నాడు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సిద్దిపేట ఎం పి పీ గా పనిచేసిన ఆయన ఉమ్మడి జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షులుగా పని చేస్తున్న ఆయన సతీమణి పూర్వ విజయను జడ్ పీ టి సి గా గెలించామన్నారు.2017.18.19.లో రీజినల్ ఆర్గనైజర్ గా నామినేటెడ్ పోస్టులు చేయడం జరిగిందని,పద్మశాలి సంఘం 765 ద్వారా అన్ని జిల్లాల అధ్యక్షులతో రాష్ట్ర కన్వీనర్ గా ఏక గ్రీవంగా ఎన్నికైన మల్లేశం ప్రస్తుతం రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులుగా పోటీ చేయనున్నారు.దాదాపు 71 సంవత్సరం వయసు లో కూడా పద్మశాలి ల బాగోగుల గురించి ఆహోర్ని శలా కృషి చేస్తూ అన్ని సంఘాలను ,అన్ని వితర సంఘాల ను కూడా ఏకీకృతం చేసి సమాజా భివృద్ధికి తోడ్పడాలని,చేనేత కార్మికులే కాకుండా,వివిధ సంఘాల కార్మికులకు సహాయం చేయడానికి ముందుంటామన్నారు.ప్రతి జిల్లాలో సంఘాలను ఏకీకృతం చేసి,ఎన్నికలు జరిపి ఆ జిల్లాల యొక్క విలువలను కాపాడ డానికి,అలాగే పద్మశలీలు రాజకీయంగా ఎమ్మెల్యే గా.ఎం.పీ లు గా.ఎమ్మెల్సీ లుగా ఎదగడానికి , కృషి చేస్తున్నామనీ,ప్రభుత్వం నుండి తగిన సహకారం అందేలా,పద్మ శాలిలు అన్ని రంగాల్లో ముందుండాలని 2014 వరకు వ్యక్తి గత రుణాలు కూడా ఇప్పించడం జరిగిందన్నారు.మంత్రి హరీష్ రావు సహకారం తో తెలంగాణా ఉద్యమంలో చురుకుగా పాల్గొని,531 రోజులు దీక్షలో పాల్గొన్నామన్నారు. తెలంగాణా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా తమను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారనే నమ్మకం ఎంతైనా ఉందన్నారు.



# కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనులను పరిశీలించిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి

**• సెప్టెంబర్ 9న ప్రారంబించేందుకు చర్యలు**

**తెలంగాణ వీణ,హనుమకొండ ప్రతినిధి, జూలై 12 :** ప్రజా కవి కాళోజి కళాక్షేత్రాన్ని కుడా వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి పనులను పరిశీలించారు. హనుమకొండలో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనులను శుక్రవారం కుడా వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 9లోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో శంకుస్థాపన చేసి తొమ్మిదేండ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదని, కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళా క్షేత్రం నిర్మాణ పనుల పై సిఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి పెట్టారని, సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళా క్షేత్రాన్ని ప్రారంబించాలని ప్రత్యేక దృష్టి పెట్టామని, జీ ప్లస్ ఫోర్ మాడల్ లో నిర్మిస్తున్న క్షేత్రంలో ఒక్కో అంతస్తులో ఒక్కో ప్రత్యేకత ఉండేలా జరుగుతున్న సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం, ఇంటీరియర్, మెకానికల్, ఎలక్ట్రికల్, ల్యాండ్ స్కేపింగ్, పాత్ వే, పార్కింగ్ పనులను మరియు గ్రౌండ్ ఫ్లోర్ లోని ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్ రూమ్స్, గ్రీన్ రూం, మొదటి అంతస్తులో ఆర్టియం, ఫ్రీ ఫంక్షన్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్, మూడు మరియు నాలుగు అంతస్తుల్లో ఫ్రీ ఫంక్షన్ హాల్స్, లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్ వాక్ లాబీ నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.



# సైనా నెహ్వాల్‌కు.. క్రికెటర్ రఘువంశీ క్షమాపణ



**ఇంటర్నెట్‌డెస్క్:** కోల్‌కతా క్రికెటర్ రఘువంశీ 'ఎక్స్' వేదికగా క్షమాపణలు చెప్పాడు. బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ చేసిన ట్వీట్‌పై అతడి కామెంట్స్ వివాదాస్పదం కావడమే ఇందుకు కారణం. ఇంతకీ ఏం జరిగిందంటే..? క్రికెట్‌తో పోల్చుకుంటే బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడలు శారీరకంగా చాలా కష్టమైనవని.. కానీ, అభిమానులు మాత్రం ఇతర క్రీడల కంటే క్రికెట్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని సైనా నెహ్వాల్ వ్యాఖ్యానించింది. "సైనా ఏం చేస్తోంది? రెజ్లర్లు, బాక్సర్లు, నీరజ్ చోప్రా ఏం చేస్తున్నారని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనుకుంటారు. ఈ క్రీడాకారులంతా దాదాపు అందరికీ తెలుసు. ఎందుకంటే తరచూ పేపర్లో వస్తుంటారు. ఇలా గుర్తింపు తెచ్చుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. కానీ, అందరి దృష్టి క్రికెట్ మీదే ఉంటోందని కొన్నిసార్లు బాధేస్తుంది. బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, టెన్నిస్ తదితర క్రీడలు శారీరకంగా ఎంతో కష్టమైనవి. షటిల్ తీసుకొని సర్వ్ చేసేంత టైం కూడా దొరకదు. అతి కష్టం మీద ఊపిరి తీసుకోవాల్సి వస్తుంది. కానీ, క్రికెట్‌లో అలాంటి పరిస్థితి ఉండదు. కానీ, అదే ఎక్కువ మందిని ఆకర్షిస్తోంది." అంటూ నిఖిల్ శర్మ పాడ్‌క్యాస్ట్‌లో నెహ్వాల్ చెప్పుకొచ్చారు. ఈ వీడియోను ఎక్స్‌లోనూ పోస్టు చేసింది. ఈ వ్యాఖ్యలు నచ్చని రఘువంశీ స్పందిస్తూ.. "బుమ్రా 150 కి.మీ వేగంతో ఆమె తలపైకి బౌలింగ్ చేస్తే ఎలా ఉంటుందో చూద్దాం" అంటూ కామెంట్ చేశాడు. దీనిపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తడంతో రఘువంశీ ఆ పోస్టును డిలీట్ చేశాడు. సైనా నెహ్వాల్‌కు క్షమాపణ చెబుతూ మరో పోస్టు పెట్టాడు. "అందరూ నన్ను క్షమించండి. నా వ్యాఖ్యలు సరదాగా తీసుకుంటారనుకున్నా. కానీ, ఆలోచించే సరికి అది పరిణతి లేని జోక్‌గా అనిపించింది. నా తప్పు తెలుసుకున్నా" అని రాసుకొచ్చాడు. 2024 ఐపీఎల్‌లో కోల్‌కతా తరపున అరంగేట్రం చేసిన రఘువంశీ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మొత్తం 10 ఇన్నింగ్స్ ఆడి.. 115.24 స్ట్రైక్ రేట్‌తో 163 పరుగులు చేశాడు.

## మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా పరిగణించాలని


# బీసీసీఐని కోరిన గంభీర్

భారత పురుషుల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియమితులయ్యాడు. శ్రీలంక పర్యటన నుంచి కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి కార్యదర్శి జై షా జూలై 09న సోషల్ మీడియాలో గంభీర్‌ను ప్రధాన కోచ్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు సహాయక సిబ్బందిని ప్రకటించాల్సి ఉంది. గంభీర్ కోచింగ్ స్టాఫ్‌లో బ్యాటింగ్ కోచ్, బౌలింగ్ కోచ్, ఫీల్డింగ్ కోచ్ ఎవరనేది ఇంకా ఖరారు కాలేదు. ఇదిలా ఉంటే.. పాకిస్థాన్ జట్టుతో కూడా పనిచేసిన టీమిండియా బౌలింగ్ కోచ్ రేసులో ఓ విదేశీ వెటరన్ పేరు కూడా చేరింది. టీమిండియా కొత్త బౌలింగ్ కోచ్ రేసులో దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ మోర్నీ మోర్కెల్ చేరాడు. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. బౌలింగ్ కోచ్ పదవికి మోర్కెల్‌ను పరిగణించాలని గంభీర్ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డును కోరాడు. మోర్నే మోర్కెల్ ఇప్పుడు ఆస్ట్రేలియాలో నివసిస్తున్నాడు. కోచ్‌గా అనేక జట్లతో పనిచేశాడు. గంభీర్, మోర్కెల్ కూడా ఐపీఎల్‌లో కలిసి పనిచేశారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్‌కు పనిచేశారు. గంభీర్ గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరిన తర్వాత మోర్కెల్ అదే జట్టులో భాగమయ్యాడు. గత ఏడాది భారత్‌లో జరిగిన వన్డే కప్‌లో పాక్ జట్టు కోచ్‌గా మోర్నీ మోర్కెల్ ఉన్నాడు. అయితే జట్టు పేలవమైన ప్రదర్శన కారణంగా అతను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి)తో తన ఒప్పందం ముగియడానికి కొన్ని నెలల ముందు తన పదవిని విడిచిపెట్టాడు. టీమ్ ఇండియా కొత్త బౌలింగ్ కోచ్ రేసులో ఇప్పటివరకు చాలా మంది పేర్లు వచ్చాయి. లక్ష్మీపతి బాలాజీ, వినయ్ కుమార్ పేర్లు కూడా



వినిపించాయి. అయితే.. భారత మాజీ బౌలర్ జహీర్ ఖాన్‌ను బీసీసీఐ పరిశీలిస్తున్నట్లు ఒక నివేదిక కూడా పేర్కొంది. 39 ఏళ్ల మోర్నీ మోర్కెల్ 2018లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైరయ్యాడు. అతడు తన కెరీర్‌లో దక్షిణాఫ్రికా తరపున 86 టెస్ట్ మ్యాచ్‌లు, 117 %ాణ×%లు, 44 %ు%20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో మోర్నీ మోర్కెల్ టెస్టులో 309, వన్డేల్లో 188, టీ20లో 47 వికెట్లు తీశాడు. ఐపీఎల్‌లో ఆటగాడిగా కూడా పాల్గొన్నాడు.

# మెద్వెదేవ్‌పై సూపర్ విక్టరీ.. రెండోసారి ఫైనల్లో అల్కరాజ్



డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్ ఫైనల్లో అడుగుపెట్టాడు. సెమీఫైనల్లో డానిల్ మెద్వెదేవ్‌ను మట్టి కరిపించి వరుసగా రెండోసారి టైటిల్ వేటకు అడుగు దూరంలో నిలిచాడు. శనివారం హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో స్పెయిన్ స్టార్ చాంపియన్ తరహాలో చెలరేగాడు. నాలుగు సెట్లపాటు ఉత్కంఠ రేపిన పోరు జయభేరి మోగించి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఆదివారం జరిగే ఫైనల్లో ఈ స్పెయిన్ యువకెరటం నొవాక్ జకోవిచ్, లొరెంజో ముసెట్టి మ్యాచ్ విజేతను ఢీ కొట్టనున్నాడు. సెంటర్ కోర్టులో సాగిన పోరులో అల్కరాజ్ తొలి సెట్ కోల్పోయాడు. అయినా నిరుత్సాహపడకుండా రెండో సెట్ నుంచి గేర్ మార్చి ప్రత్యర్థిని హడలెత్తించాడు. రష్యా ఆటగాడైన మెద్వెదేవ్ సైతం గట్టి పోటీనివ్వడంతో మ్యాచ్ నాలుగో సెట్ వరకూ వెళ్లింది.

## వింబుల్డన్‌లో హిట్‌మ్యాన్..

# లుక్ అదిరిందిపో..!



భారత కెప్టెన్ రోహిత్ శర్మ హాలీ డేను ఎంజాయ్ చేస్తున్నాడు. వరల్డ్ కప్‌లో నీలి రంగు జెర్సీతో ట్రోఫీ పట్టేసిన హిట్‌మ్యాన్ ఇప్పుడు సూట్ బూటు గెటప్‌లోకి మారాడు. ఫ్యామిలీతో లండన్ పర్యటనకు వెళ్లిన రోహిత్.. వింబుల్డన్ టోర్నమెంట్‌లో తళుక్కుమన్నాడు. విజిటర్స్ గ్యాలరీలో కూర్చొని సెమీఫైనల్ మ్యాచ్ వీక్షించాడు. దాంతో, వరల్డ్ కప్ హీరో రోహిత్‌కు వింబుల్డన్ నిర్వాహకులు స్వాగతం చెప్తూ ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్ ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# రాహుల్ ద్రవిడ్ నాకు ఇచ్చిన బెస్ట్ అడ్వైజ్ అదే: అక్షర్ పటేల్




టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై స్టార్ ఆల్‌రౌండర్, టీ20 ప్రపంచకప్ విజేత అక్షర్ పటేల్ ప్రశంసల జల్లు కురిపించాడు. రాహుల్ ద్రవిడ్ అద్భుతమైన కోచ్ అని కొనియాడాడు. ఈ తరానికి తగ్గట్లు అతను అప్‌డేట్ అయ్యాడని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో అక్షర్ పటేల్‌ను అప్‌ది ఆర్డర్‌లో పంపించి రాహుల్ ద్రవిడ్ ఫలితాన్ని రాబట్టాడు. 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును విరాట్ కోహ్లీతో కలిసి అక్షర్ పటేల్ ఆదుకున్నాడు. 31 బంతుల్లో 4 సిక్స్‌లు, ఓ ఫోర్ సాయంతో 47 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. ఈ టీ20 ప్రపంచకప్ విజయంతో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. అతనికి టీమిండియా ఆటగాళ్లు ఐసీసీ టైటిల్‌తో వీడ్కోలు పలికారు. తాజాగా ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్షర్ పటేల్.. రాహుల్ ద్రవిడ్ తనకు ఇచ్చిన ఓ అడ్వైజ్ గురించి చెప్పుకొచ్చాడు. 'భారత్-ఏ జట్టుకు ఆడుతున్నప్పటి నుంచి నాకు రాహుల్ ద్రవిడ్ తెలుసు. మూడేళ్ల పాటు టీమిండియాకు దూరంగా ఉన్న నేను భారత్-ఏకు ప్రాతినిథ్యం వహించాను. ఆ సమయంలో భారత్-ఏ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఉన్నారు. ఆ టైమ్‌లో ఆయన నాకు ఎంతో అండగా నిలిచారు. రాహుల్ ద్రవిడ్ ఎప్పుడూ ఒకటే చెప్పేవాడు. భారత్ తరపున ఎన్ని పరుగులు చేసినా.. ఎంత మంచి ఇన్నింగ్స్‌లు ఆడినా కొన్నేళ్ల తర్వాత పెద్దగా గుర్తుకు ఉండవని, అదే ప్రపంచకప్ గెలిస్తే జీవితాంతం మరిచిపోలేని అనుభూతిగా నిలిచిపోతుందని చెప్పేవాడు. రాహుల్ ద్రవిడ్.. క్రికెట్ జెంటిల్‌మన్. రోహిత్ శర్మ కూడా ఇదే చెప్పేవాడు. రాహుల్ ద్రవిడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కుర్రాళ్లకు తగ్గట్లు తన వ్యక్తిత్వాన్నే మార్చుకున్నాడు. ఆయన ఆడినప్పటికీ ఇప్పటికీ ఆటలో చాలా మార్పులు వచ్చాయి. అందుకు అనుగుణంగా ఆయన మారడం గొప్ప విషయం. డ్రెస్సింగ్ రూమ్‌లో మ్యూజిక్ సౌండ్ ఎక్కువ పెట్టినా.. అల్లరి చేసినా పెద్దగా పట్టించుకునేవారు కాదు. ప్రపంచకప్ విజయంతో ఆయనకు వీడ్కోలు ఇవ్వడం సంతోషంగా ఉంది. ప్రపంచకప్ కంటే పెద్ద విజయం ఏది లేదు.' అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ వారసుడిగా గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా ఎంపికయ్యాడు. శ్రీలంక పర్యటనతో ఆయన హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న అక్షర్ పటేల్ కూడా ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నాడు.

# బాధపడొద్దు.. ఆ ముగ్గురూ ఇంకా ఆడతారు: వీవీఎస్ లక్ష్మణ్



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్ భారత్ క్రికెట్ అభిమానులకు ఎన్నో అనుభూతుల్ని మిగిల్చింది. 13 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ టీమ్ ఇండియా ప్రపంచకప్ గెలుచుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చావుదెబ్బ కొట్టి.. కప్ సొంతం చేసుకున్న ఆ క్షణాల్లో సగటు క్రికెట్ అభిమానుల హృదయాలు ఆనందంతో ఉప్పొంగిపోయాయి. కానీ, కప్ సాధించిన నిమిషాల వ్యవధిలోనే కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించడం ఒకింత ఆవేదనకు గురి చేసింది. అయితే, భారత్ మాజీ క్రికెటర్, ఇటీవల జింబాబ్వే టూర్‌కు ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన వీవీఎస్ లక్ష్మణ్ అలాంటి వారందరికీ కాస్త ఉపశమనం కలిగించే వార్త చెప్పారు. భారత్ క్రికెట్‌ను ఎంతో ఎత్తుకు తీసుకెళ్లిన ఈ త్రయం.. పొట్టి క్రికెట్ నుంచి వైదొలగినా.. వన్డే, టెస్ట్ ఫార్మట్లలో ఇంకొన్నాళ్లు కొనసాగుతారని తెలిపారు. "విరాట్, రోహిత్, జడేజా అద్భుత నైపుణ్యం కలిగిన ఆటగాళ్లు. భారత్ క్రికెట్ పురోగతికి ఎంతో కృషి చేశారు. వారికి నా హృదయపూర్వక అభినందనలు. అద్భుతమైన ఆటతీరుతో.. యువ క్రికెటర్లకు మార్గదర్శకులుగా నిలిచారు. వారి ఆట ఎంతో మందికి ఆదర్శప్రాయం. గ్రౌండ్‌లో పక్కా ప్లాన్‌తో వ్యవహరించే ఈ ముగ్గురూ.. టీ20ల నుంచి వైదొలుగుతున్నారంటే.. అంతే ప్రణాళికతో మిగతా ఫార్మాట్‌లో కొనసాగేందుకు ఇప్పటికే సిద్ధమై ఉంటారని అనుకుంటున్నా. వాళ్లు వన్డే, టెస్ట్ ఫార్మాట్‌లలో ఇంకొన్నాళ్లు ఆడి దేశానికి మరిన్ని ట్రోఫీలు తీసుకొస్తారన్న నమ్మకం నాకుంది. వాళ్ల అద్భుత టీ20 కెరియర్‌కు అభినందనలు" అని లక్ష్మణ్ అన్నారు. ఈ వీడియోను బీసీసీఐ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. మరోవైపు, కొత్త కోచ్ గంభీర్ నేతృత్వంలో టీమ్ ఇండియా శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. దీనికి సంబంధించిన జట్టును ఇంకా ప్రకటించలేదు.



# మరో అమ్మాయితో హార్దిక్ పాండ్యా డేటింగ్.. బాంబు పేల్చిన నటాషా!

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మరో అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత కొద్ది రోజులుగా తన సతీమణి నటాషా స్టాంకోవిచ్‌కు హార్దిక్ పాండ్యా దూరంగా ఉంటున్నాడు. ఈ ఇద్దరూ విడాకులు తీసుకుంటున్నారని జోరుగా ప్రచారాం సాగుతోంది. అయితే ఈ ప్రచారంపై హార్దిక్-నటాషాలు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ ఇద్దరి వ్యవహారం విడాకుల వార్తలకు బలం చేకూర్చుతోంది. ఐపీఎల్ 2024 సీజన్ కంటే ముందు నుంచే ఈ ఇద్దరూ దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాను పెళ్లి చేసుకున్న తర్వాత ప్రతీ ఐపీఎల్ సీజన్‌కు హాజరైన నటాషా స్టాంకోవిచ్.. ఐపీఎల్ 2024 సీజన్‌లో మాత్రం కనిపించలేదు. అంతేకాకుండా సోషల్ మీడియా వేదికగా తన పేరు చివరన ఉన్న పాండ్యాను తొలగించింది. మార్చి 4న నటాషా స్టాంకోవిచ్ పుట్టినరోజు కాగా.. హార్దిక్ ఆమెకు విషెస్ కూడా తెలియజేయలేదు. టీ20 ప్రపంచకప్ 2024 సమయంలోనూ నటాషా కనిపించలేదు. ఫైనల్లో సౌతాఫ్రికాపై విజయం సాధించి 11 ఏళ్ల నిరీక్షణ తర్వాత భారత్ ఐసీసీ టైటిల్ సాధించింది. ఈ విషయంలో హార్దిక్ కీలక పాత్ర పోషించాడు. కానీ తన భర్త విజయం గురించి నటాషా ఎక్కడా కామెంట్ చేయలేదు. ఇంటికొచ్చిన హార్దిక్ పాండ్యా..

# కుటుంబసమేతంగా అనంత్ అంబానీ పెళ్లికి ధోనీ..

ప్రముఖ వ్యాపారవేత్త, రియల్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ వివాహం అంగరంగవైభవంగా జరుగుతోంది. కాసేపట్లో వధువు రాధికా మర్చంట్‌ను ఆయన వివాహం చేసుకోబోతున్నారు. ఈ వివాహ వేడుకను తిలకించేందుకు సినీ, రాజకీయ, క్రీడా రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోని తన సతీమణి సాక్షి, కుమార్తె జీవాతో కలిసి ముంబైలోని 'జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్'కు వచ్చారు. బంగారు వర్ణం సంప్రదాయ దుస్తుల్లో ఆయన అదుర్స్ అనిపించారు. ఆయన సతీమణి సాక్షి చిలుకపచ్చ రంగు డ్రెస్‌లో, కుమార్తె పసుపు రంగులో డ్రెస్‌లో మెరిశారు.



# ప్రణీత్ హనుమంతు దెబ్బకు.. హరోంహర ఓటీటీ వాయిదా..!



నవ దళపతి సుధీర్ బాబు హీరోగా.. జ్ఞాన సాగర ద్వారక దర్శకత్వం వహించిన చిత్రం హరోం హర. మాళవిక శర్మ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం గత నెల 14వ తేదీన థియేటర్లలోకి వచ్చింది.సినిమాకు ముందు విడుదల చేసిన టీజర్, పోస్టర్ అన్నీ కూడా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కానీ మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది ఈ సినిమా. ఇదిలా ఉండగా.. ఈనెల 11వ తేదీన ఆహా , ఈటీవీ విన్ యాప్ లలో స్ట్రీమింగ్ కి రావాల్సి ఉంది.. కానీ సాంకేతికలోపం వల్ల సినిమా స్ట్రీమింగ్ ఆగిపోయింది అనే వార్తలు వినిపించాయి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. ప్రముఖ యూట్యూబర్ ప్రణీత్ హనుమంత్ వల్లే ఓటీటీ స్ట్రీమింగ్ ఆగిపోయిందని సమాచారం.గత నాలుగు రోజులుగా యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు ఏ రేంజ్ లో వైరల్ అయ్యాడో అందరికీ తెలిసిందే. తండ్రి కూతుళ్ళకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. తప్పుగా దానిని చిత్రీకరిస్తూ.. డిబేట్ పెట్టి మరీ స్నేహితులతో నవ్వుతూ ఎగతాళిగా అసభ్య పదజాలం వాడుతూ రెచ్చిపోయారు.ఈ వీడియో కాస్త హీరో సాయిధరమ్ తేజ్ వరకూ చేరడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం.. చేయడమే కాదు ఆ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తల్లిదండ్రులకు హెచ్చరిక జారీ చేస్తూ.. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులకు, డిప్యూటీ ముఖ్యమంత్రులకు ఇలాంటి సోషల్ మీడియా మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ మేరకు తెలంగాణ పోలీస్ యంత్రాంగం అతడిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నేపథ్యంలోని ఇలాంటి వ్యక్తి తమ సినిమాలో ఉన్నాడని తెలిస్తే ఎవరు చూడరని.. తమకు చెడ్డ పేరు వస్తుందని ఆలోచించిన నిర్మాతలు.. అతడు చేసిన సన్నివేశాలను సినిమా నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే సినిమాలో అతడి సన్నివేశాలను తీసేసి ఆ తర్వాత సినిమాను ఆహా , ఈటీవీ విన్ యాప్ లలో స్ట్రీమింగ్ చేయబోతున్నారని సమాచారం.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్ పై.. సుమంత్ జి నాయుడు.. నిర్మించిన ఈ సినిమా త్వరలోనే స్ట్రీమింగ్ కి సిద్ధం కానుంది. ఏదేమైనా ఇలాంటి మానవ మృగాలకు కఠిన శిక్ష పడాలి.. అని అటు సెలబ్రిటీలు, రాష్ట్రాల ప్రజలు కూడా కోరుకున్నారు.. అందులో భాగంగానే అతడిని పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. మొత్తానికి అయితే అతడు నటించిన సన్నివేశాలను కూడా సినిమా నుంచి తొలగించబోతున్నట్లు తెలుస్తోంది.అందుకే హరోంహర ఓటిటి వాయిదా పడినట్లు సమాచారం.



# మెగాస్టార్‌తో సమంత.. ఇదెక్కడి ట్విస్ట్ అంటున్న ఫ్యాన్స్

కొన్నిసార్లు రావడం లేట్ అవ్వొచ్చేమో గానీ రావడం మాత్రం పక్కా.. ఈ డైలాగ్ పవన్ కళ్యాణ్‌దే అయినా ఇప్పుడు వాడుకుంటున్నది మాత్రం సమంత. చాలా రోజులుగా లకు దూరంగా ఉన్న స్యామ్..ఏకంగా మెగాస్టార్ తోనే కమ్ బ్యాక్ ఇస్తున్నారు. పైగా తనకు లైఫ్ ఇచ్చిన దర్శకుడికే లైఫ్ ఇచ్చేందుకు వచ్చేస్తున్నారు ఈ బ్యూటీ. ఇంతకీ ఏంటా కాంబినేషన్..? ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. కనీసం నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటో కూడా చెప్పలేదు. ఒప్పుకున్న వరకు పూర్తి చేసి.. హెల్త్‌పై ఫోకస్ చేసారు ఈ బ్యూటీ.కొన్నిసార్లు రావడం లేట్ అవ్వొచ్చేమో గానీ రావడం మాత్రం పక్కా.. ఈ డైలాగ్ పవన్ కళ్యాణ్‌దే అయినా ఇప్పుడు వాడుకుంటున్నది మాత్రం సమంత. చాలా రోజులుగా లకు దూరంగా ఉన్న స్యామ్.. ఏకంగా మెగాస్టార్ తోనే కమ్ బ్యాక్ ఇస్తున్నారు. పైగా తనకు లైఫ్ ఇచ్చిన దర్శకుడికే లైఫ్ ఇచ్చేందుకు వచ్చేస్తున్నారు ఈ బ్యూటీ. ఇంతకీ ఏంటా కాంబినేషన్..?ఖుషీ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు సమంత. కనీసం నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటో కూడా చెప్పలేదు. ఒప్పుకున్న వరకు పూర్తి చేసి.. హెల్త్‌పై ఫోకస్ చేసారు ఈ బ్యూటీ. పైగా ఈ మధ్యే సద్గురు ఆశ్రమానికి వెళ్లి ఆధ్యాత్మిక చింతనలో కనిపించారు.ఈమె తీరు చూసాక.. ఇప్పట్లో లు చేయడం కష్టమే అనుకున్నారు కానీ అంతలోనే కొత్త కు ఓకే చెప్పారు స్యామ్. కొన్ని రోజులుగా కేవలం యాడ్స్ మాత్రమే చేస్తున్నారు సమంత. అది కూడా సౌత్ కాదు.. బాలీవుడ్ నటులతోనే కమర్షియల్స్‌లో నటిస్తున్నారు.అయితే చాలా నెలల తర్వాత తనకు లైఫ్ ఇచ్చిన దర్శకుడి కోసం సౌత్ ఓకే చేసారు సమంత. ఏ మాయ చేసావే, ఎటో వెళ్లిపోయింది మనసు లాంటి ల తర్వాత గౌతమ్ మీనన్‌తో చేస్తున్నారు స్యామ్.మమ్ముట్టి హీరోగా గౌతమ్ మీనన్ ఓ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో సమంత హీరోయిన్‌గా నటిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలు కానుంది. సమంత, మమ్ముట్టి జాయిన్ కానున్నారు. ఈ తోనే మలయాళ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నారు సమంత. ఎవరి కోసం ఈ సైన్ చేసినా.. సమంత మళ్లీ ల్లోకి కమ్ బ్యాక్ ఇస్తుండటంతో ఖుషీ అవుతున్నారు ఫ్యాన్స్.

# పాపం షాలిని.. ఇప్పటికి అర్జున్ రెడ్డి బ్యూటీగానే సర్వే.! నో ఆఫర్స్..



పాత్ బ్రేకింగ్‌తో ఎంట్రీ ఇవ్వడం మ్యాటర్ కాదు.. అది మన కెరీర్‌కు ఎంతవరకు యూజ్ అయిందనేది మ్యాటర్. ఆఫర్స్ రానపుడు.. అవకాశాల వేటల వెనకబడినపుడు ఏ తో ఎంట్రీ ఇచ్చినా వృథానే.ఇక్కడ ఓ హీరోయిన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. సెన్సేషనల్ తో ఎంట్రీ ఇచ్చినా.. సింగిల్ ఆఫర్ కోసం వేచి చూస్తున్న ఆ బ్యూటీ ఎవరో తెలుసా..? కొందరు హీరోయిన్లు ఎన్ని లు చేసినా మొదటి ముద్ర మాత్రం అలాగే ఉండిపోతుంది. అలాంటి బ్యూటీనే షాలిని పాండే.పాత్ బ్రేకింగ్ తో ఎంట్రీ ఇవ్వడం మ్యాటర్ కాదు.. అది మన కెరీర్‌కు ఎంతవరకు యూజ్ అయిందనేది మ్యాటర్. ఆఫర్స్ రానపుడు.. అవకాశాల వేటల వెనకబడినపుడు ఏ తో ఎంట్రీ ఇచ్చినా వృథానే. ఇక్కడ ఓ హీరోయిన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది.సెన్సేషనల్ తో ఎంట్రీ ఇచ్చినా.. సింగిల్ ఆఫర్ కోసం వేచి చూస్తున్న ఆ బ్యూటీ ఎవరో తెలుసా..? కొందరు హీరోయిన్లు ఎన్ని లు చేసినా మొదటి ముద్ర మాత్రం అలాగే ఉండిపోతుంది. అలాంటి బ్యూటీనే షాలిని పాండే.థియేటర్ ఆర్టిస్ట్ కావడం తో చిన్న చిన్న ఎక్స్‌ప్రెషన్స్ కూడా అద్భుతంగా పలికిస్తారు ఈ బ్యూటీ. అర్జున్ రెడ్డి తో టాలీవుడ్‌కు పరిచయ మైన షాలిని.. ఆ తర్వాత ఆ రేంజ్ మ్యాజిక్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. అర్జున్ రెడ్డి తర్వాత విజయ్ దేవరకొండ రేంజ్ మారిపోయింది. హిట్టు ఫ్లాపులతో పనిలేకుండా ఈయన యూత్ ఐకాన్ అయిపోయారు. ఇప్పటికీ అదే ఇమేజ్ రౌడీ బాయ్‌కు బాగా హెల్ప్ అవుతుంది. అలాగే సందీప్ రెడ్డి వంగా సైతం పాన్ ఇండియన్ డైరెక్టర్ అయిపోయారు.కానీ అర్జున్ రెడ్డిలో నటించిన షాలిని పాండేకు మాత్రం ఆ ఇమేజ్ అంతగా వర్కవుట్ అవ్వలేదు. అర్జున్ రెడ్డి తర్వాత మహానటి, ఎన్టీఆర్ కథానాయకుడు లాంటి లు చేసారు షాలిని పాండే. అలాగే 118, ఇద్దరి లోకం ఒకటే ల్లో హీరోయిన్‌గా నటించారు.కానీ వీటిలో ఏ ఒక్కటి కూడా షాలిని పాండే కెరీర్‌కి హెల్ప్ అవ్వలేదు. హిందీలోనూ అడపా దడపా ఆఫర్స్‌తోనే నెట్టుకొస్తున్నారు అర్జున్ రెడ్డి బ్యూటీ. ప్రస్తుతం అవకాశాల కోసం గ్లామర్ షో చేయడం తప్ప మరో ఆప్షనే లేకుండా పోయింది ఈ భామకు.అందుకే ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో కొత్త కొత్త ఫోటోషూట్స్ చేస్తూనే ఉంటారు షాలిని. తాజాగా మరోసారి ఇదే చేసారు ఈ భామ. షాలిని కొత్త ఫోటోషూట్‌కు అదిరిపోయే రెస్పాన్స్ వస్తుంది. మొత్తానికి చూడాలిక.. షాలిని దశ మార్చేసే ఎప్పటికి వస్తుందో..?


GS9TV తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written